ప్రభాత
వెలుగు
02.02.2024
శుక్రవారం | హైదరాబాద్
సంపుటి: 9 సంచిక: 349 పేజీలు: 12 | ₹ 5
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | WARANGAL | JAGTIAL
www.v6velugu.com
Follow: v6velugu



వికసిత్ భారత్‌కు బలమైన పునాది వేసేలా మధ్యంతర బడ్జెట్‌కు రూపకల్పన జరిగింది. యువత, పేదలు, మహిళలు, రైతుల సాధికారతకు ఈ బడ్జెట్ దోహదం చేస్తుంది. యువత ఆకాంక్షలను ప్రతిబింబించేలా కేటాయింపులు జరిగాయి. ద్రవ్యలోటును కంట్రోల్ చేస్తూనే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ను రూ. 11 లక్షల కోట్లకు పెంచడం చరిత్రాత్మక నిర్ణయం.
- ప్రధాని నరేంద్ర మోదీ

మొత్తం బడ్జెట్ (రూ.కోట్లలో) **47,65,768**

రెవెన్యూ వసూళ్లు **30** లక్షల కోట్లు	మొత్తం వ్యయం **51.5** లక్షల కోట్లు
మూలధన వసూళ్లు **17.6** లక్షల కోట్లు	సాధారణ ఖర్చులు **36.5** లక్షల కోట్లు
ఆర్థిక లోటు **3.9** లక్షల కోట్లు	క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ **15.0** లక్షల కోట్లు

సాదాసీదా
వరాల్లేవ్.. వాతల్లేవ్
ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మల

రక్షణ రంగానికి దండిగా నిధులు.. సాగుకు అంతంతే.. హెల్త్, ఇతర సెక్టార్లకు ఫర్వాలేదు

ఐదేండ్లలో మరో 2 కోట్ల ఇండ్ల నిర్మాణం.. కోటి కుటుంబాలకు 300 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్

ట్యాక్స్ స్లాబ్స్‌లో ఎలాంటి మార్పుల్లేవ్.. ఎలక్ట్రిక్ వాహనాల వాడకానికి ప్రోత్సాహం

అంగన్‌వాడీ సిబ్బందికి ఆయుష్మాన్ భారత్.. ప్రజల ఆదాయం 50% పెరిగిందన్న నిర్మల



లోక్‌సభ ఎన్నికలకు రెండు నెలల టైమే ఉండటంతో నొప్పించక.. ఒప్పించక సాదాసీదాగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను తీసుకువచ్చింది. ఎలాంటి వరాలు లేవు.. వాతలూ లేవు. కొత్త పథకాలు లేవు.. సామాన్యులపై పెద్దగా భారమూ లేదు. 2024 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను గురువారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. దేశంలో పేదరికాన్ని నిర్మూలించడమే తమ లక్ష్యమని, 2047 నాటికి 'అభివృద్ధి చెందిన దేశం'గా భారత్ ఎదుగుతుందని అన్నారు. పదేండ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని, ప్రజల ఆదాయం 50 శాతం పెరిగిందని పేర్కొన్నారు. బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి రూ. 6 లక్షల కోట్లకుపైగా కేటాయించారు. మిగతా రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగానికి అంతంత మాత్రంగానే కేటాయింపులు జరిపారు. కొత్తగా 2 కోట్ల మందికి పీఎం ఆవాస్ యోజన కింద ఇండ్లు కట్టిస్తామని, రూఫ్‌టాప్ సోలార్ స్కీమ్ కింద కోటి కుటుంబాలకు 300 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందజేస్తామని ప్రకటించారు. ట్యాక్స్‌పేయర్స్‌కు గత బడ్జెట్‌లోని పద్ధతినే రిపీట్ చేశారు. రూ. 7 లక్షల వరకు (కొత్త సిస్టమ్ ప్రకారం) పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ట్యాక్స్ చెల్లింపుల్లో కొంత ఊరట లభిస్తుందని వేతన జీవులు భావించినా.. నిరాశే ఎదురైంది.

రాష్ట్రంలో రైల్వేకు రూ.5 వేల కోట్లు

- పెట్టుబడుల కింద మరో రూ.31,221 కోట్ల ఖర్చు: అశ్వినీ వైష్ణవ్
- రైల్వేల అభివృద్ధికి మూడు ఎకనామిక్ కారిడార్లు : నిర్మలా సీతారామన్

06

ముఖ్యమైన శాఖలకు కేటాయింపులు (రూ.లక్షల కోట్లలో..)

శాఖ	కేటాయింపు
డిఫెన్స్	6.21
రైల్వే	2.55
హోంశాఖ	2.03
రూరల్ డెవలప్‌మెంట్	1.77
ట్రాన్స్ పోర్ట్ అండ్ హైవేస్	2.78
కన్జ్యూమర్ అఫైర్స్	2.13
కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్	1.68
కమ్యూనికేషన్స్	1.37
అగ్రికల్చర్	1.27

వివిధ పథకాలకు.. (రూ. కోట్లలో..)

కేటాయింపు	పథకం
86,000	ఉపాధి హామీ
80,671	పీఎం ఆవాస్ యోజన
8,500	సోలార్ పవర్
7,500	ఆయుష్మాన్ భారత్
6,903	సెమీ కండక్టర్స్-ఎకో సిస్టమ్
6,200	ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్
600	నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్


బడ్జెట్ వార్తలు.. 7,8,9 పేజీల్లో



04

ప్రతి సెగ్మెంట్‌కు 10 కోట్లు

రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు రూ.10 కోట్ల చొప్పున 119 నియోజకవర్గాలకు మొత్తం రూ. 1,190 కోట్ల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. బడ్జెట్ కేటాయింపుల నుంచి ఆ నిధులను విడుదల చేయనుంది.



06

జ్ఞానవాపిలో పూజలు షురూ

యూపీలోని జ్ఞానవాపి మసీదులోని బేస్‌మెంట్‌లో ఉన్న హిందూ దేవుళ్లకు భక్తులు పూజలు నిర్వహించారు. వారణాసి జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పుతో భక్తులు బుధవారం అర్ధరాత్రి 12.00 గంటలు దాటాక ఆలయాన్ని తెరిచారు.



05

ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

గజ్వేల్ ఎమ్మెల్యేగా మాజీ సీఎం కేసీఆర్ గురువారం ప్రమాణం చేశారు. మధ్యాహ్నం అసెంబ్లీకి చేరుకున్న ఆయన వాకర్ సాయంతో స్పీకర్ చాంబర్‌కు వెళ్లారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆయనతో ప్రమాణం చేయించారు.

మరో రెండు గ్యారంటీలు
అమలు చేద్దాం
రూ.500కు సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు.. వీటిలో రెండింటి అమలుకు రెడీగా ఉండండి
అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



- ఈ బడ్జెట్‌లోనే నిధుల కేటాయింపు
- అర్హులెవరికీ నష్టం జరగొద్దు
- లేనిపోని రూల్స్ పెట్టి జనాన్ని ఇబ్బంది పెట్టొద్దు
- గ్యారంటీలకు దరఖాస్తులు నిరంతర ప్రక్రియ
- తప్పుగా వచ్చిన అప్లికేషన్లను ఫీల్డ్ లెవెల్‌లో రీవెరిఫికేషన్ చేయాలని సూచన

హైదరాబాద్, వెలుగు: మరో రెండు గ్యారంటీల అమలుకు సన్నాహాలు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లలో రెండింటిని తక్షణమే అమలుచేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు, ఆరు గ్యారంటీలపై గురువారం సెక్రటేరియెట్‌లో కేబినెట్ సబ్ కమిటీ మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలను వెంటనే అమలు చేద్దామని ఆయన అన్నారు. వీటికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో రెడీగా ఉండాలని అధికారులకు సూచించారు. ఒక్కో స్కీమ్ అమలుకు ఎంత ఖర్చవుతుంది.. ఎంత మందికి లబ్ధి కలుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బడ్జెట్‌లోనే వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని ఆర్థిక శాఖకు సీఎం సూచించారు.

మిగతా 4లో

ఇంద్రవెల్లిలో సిద్ధమైన సభావేదిక



04

ఇయ్యాల ఇంద్రవెల్లిలో
రేవంత్ సభ
ఇక్కడి నుంచే లోక్‌సభ ఎన్నికల శంఖారావం

నాగోబా ఆలయం, ఇంద్రవెల్లి అమరవీరుల స్మారక స్థూపం సందర్శన



సీఎం సభను సక్సెస్ చేద్దాం

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

05



ఆదిలాబాద్ నుంచే అభివృద్ధికి అడుగు

ఇంద్రవెల్లి పోరాట స్ఫూర్తితోనే అధికారంలోకి కాంగ్రెస్: మంత్రి సీతక్క

05

శ్రీశైలం, నాగార్జునసాగర్..
కృష్ణాబోర్డు పరిధిలోకి!

పవర్‌హౌస్‌లు మినహా ఔట్‌లెట్ల అప్పగింతకు ఏపీ, తెలంగాణ ఓకే

కేఆర్ఎంబీ సమావేశంలో నిర్ణయం

ప్రాజెక్టులు ఇచ్చేందుకు ఒప్పుకోబోమని జనవరి 27న జలశక్తి శాఖ సెక్రటరీకి తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ లేఖ

కేఆర్ఎంబీ మీటింగ్ తర్వాత మీడియాకు లేఖ రిలీజ్

06

'జెంట్స్ స్పెషల్' పేరుతో ఆర్టీసీ బస్
ఎల్బీనగర్–ఇబ్రహీంపట్నం రూట్‌లో ఒక ట్రిప్ నడిపిన అధికారులు

పర్మిషన్ లేకుండా నడపడంపై ఉన్నతాధికారుల ఆగ్రహం



హైదరాబాద్, వెలుగు: ఆర్టీసీలో 'జెంట్స్ స్పెషల్' పేరుతో బస్ నడపడం వివాదాస్పదమైంది. ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండానే ఇబ్రహీంపట్నం డిపో అధికారులు గురువారం 'పురుషులకు మాత్రమే' పేరుతో బస్సు నడిపారు. కాలేజీ స్టూడెంట్స్ రద్దీ అధికంగా ఉందని ఎల్ బీ నగర్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు ఒక ట్రిప్ నడిపారు. ఈ బస్సు ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ రూట్ లో ఎక్కువ సంఖ్యలో ఇంజనీరింగ్ కాలేజీలు ఉండడంతో బస్సుల్లో నిత్యం రద్దీ ఉంటున్నది. ఫుట్ బోర్డుపై వేలాడుతూ స్టూడెంట్స్ జర్నీ చేస్తున్నారు.

మిగతా 4లో

మళ్లా మంత్రినైతనేమో!
ఐదేండ్లలో ఏదైనా జరగొచ్చు: మల్లారెడ్డి

- త్వరలోనే సీఎం రేవంత్‌ను కలుస్త
- కాంగ్రెస్ గెలుస్తదని కలలో కూడా అనుకోలేదు
- ఆ షాక్ నుంచి మేమింకా తేరుకోలేదు
- మీడియాతో మాజీ మంత్రి చిట్ చాట్



హైదరాబాద్, వెలుగు: మళ్లా మంత్రిని అయితానేమోనని మాజీ మంత్రి మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. తనకు అదృష్టముంటే, రాసి పెట్టి ఉంటే ఐదేండ్లలో ఏదైనా జరగొచ్చని ఆయన అన్నారు. గురువారం అసెంబ్లీ ఆవరణలో మీడియాతో మల్లారెడ్డి చిట్‌చాట్ చేశారు. బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ గెలుస్తుందని కలలో కూడా ఊహించలేదని ఆయన అన్నారు.

మిగతా 5లో

టాలీవుడ్ డ్రగ్స్ కేసులు కొట్టివేత
12 కేసుల్లో 6 కేసులను కొట్టేసిన కోర్టులు

- సరైన సాక్ష్యాధారాలు అందించని ఎక్సైజ్ అధికారులు
- ఫోరెన్సిక్ రిపోర్ట్‌ల ఆధారంగా తీర్పులు
- పూరీ జగన్నాథ్, రవితేజ, తరుణ్ సహా పలువురిపై కేసులు కొట్టివేత

హైదరాబాద్, వెలుగు: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన టాలీవుడ్ డ్రగ్స్ కేసులు కోర్టుల్లో వీగిపోతున్నాయి. మొత్తం 12 కేసుల్లో ఎక్సైజ్ అధికారులు సరైన సాక్ష్యాధారాలు అందించకపోడంతో 6 కేసులను కొట్టివేశాయి. మరో 6 కేసులు వివిధ కోర్టుల్లో విచారణలో ఉన్నాయి. ఎన్‌డీపీఎస్ ప్రొసీజర్‌ను ఎక్సైజ్ అధికారులు పాటించకపోవడం, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) రిపోర్టుల్లో సెలబ్రిటీలు డ్రగ్స్ తీసుకున్నట్లు ఆనవాళ్లు లేకపోవడంతో కేసులను కొట్టివేసినట్లు తెలిసింది. గత 4 నెలల్లో నాంపల్లి, రంగారెడ్డి, సికింద్రాబాద్ కోర్టులు ఆరు కేసుల్లో తీర్పులు వెలువరించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాగా, డ్రగ్స్ సప్లయర్ కెల్విన్, పాతబస్తీకి చెందిన అబ్దుల్ వాహిద్, అబ్దుల్ ఖుద్దూస్‌ను 2017 జూన్‌లో ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు.

మిగతా 6లో